ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.05.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదులు నిశ్చింతగా ఊపిరి పీల్చుకునే చోటు ఇక పాకిస్తాన్లో ఎక్కడా మిగలలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
2. సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.
3. పంజాబ్ లోని ఫిరోజ్పూర్ వద్ద అనుకోకుండా పాకిస్తాన్ సరిహద్దు దాటి న BSF సైనికుడు పూర్ణం కుమార్ షాను పాకిస్తాన్ సైన్యం ఈరోజు మన దేశానికి తిరిగి అప్పగించింది.
4. ఈరోజు అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

## PRIME MINISTER NARENDRA MODI

ఉగ్రవాదులు నిశ్చింతగా ఊపిరి పీల్చుకునే చోటు ఇక పాకిస్తాన్లో ఎక్కడా మిగలలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. పాకిస్తాన్ కు ప్రత్యక్షంగా గట్టి హెచ్చరిక చేస్తూ ఉగ్రవాదులను వారి ఇళ్ళలోనే నిర్మూలించే సామర్థ్యం భారత్ కి ఉందని చెప్పారు. పంజాబ్లోని ఆదంపూర్లో వైమానిక దళ స్థావరంలో మన దేశ వాయుసేనకు చెందిన వీరులతో మాట్లాడుతూ...

[PM MODI-PIN-POINTED TARGET]

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రశంసిస్తూ ప్రధానమంత్రి పాకిస్తాన్ లో 9 ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చిందని చెప్పారు. ఈ ఉగ్రవాదులకు వెన్నుదన్నుగా ఉన్న పాకిస్తాన్ సైన్యాన్ని కూడా భారత సేనలు తరిమికొట్టాయని ఆయన అన్నారు. అమాయక ప్రజల రక్తాన్ని చిందిస్తే కేవలం తమ నాశనమే కాకుండా తమ మనుగడయే పూర్తిగా ధ్వంసమవుతుందన్న విషయాన్ని ఇప్పుడు ఉగ్రవాదులు వారి వెనుక ఉన్న సూత్రధారులు గుర్తించారని మోడీ అన్నారు.

[S/B-PM MODI-DESTRUCTION-27 SECS]

ఆపరేషన్ సింధూర్ సందర్భంగా దేశాన్ని కాపాడడంలో మన సాయుధ దళాలు చూపిన ధైర్యాన్ని సాహసాన్ని అంకిత భావాన్ని ప్రధానమంత్రి ప్రసంసించారు. ఆపరేషన్ సింధూర్ దేశ మనో స్థైర్యాన్ని మరింతగా పెంచి దేశాన్ని ఒక తాటిపైకి తెచ్చి సమైక్యం చేసి సరిహద్దులకు రక్షణ కల్పించిందని ఆయన అన్నారు. మన దేశం పట్ల మనకున్న ఆత్మ గౌరవ భావనను మునుపెన్నడూ లేని స్థాయిలో కొత్త శిఖరాలకు సాయుధ దళాలు తీసుకువెళ్లాయని ప్రధానమంత్రి అన్నారు.

NSD

**CJI GAVAI-OATH**

భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జస్టిస్ గవాయ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. నిన్న పదవీ విరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో జస్టిస్ బి ఆర్ గవాయ్ నియమితులయ్యారు. ఉ ప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ , పలువురు కేంద్ర మంత్రులు , సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**సౌండ్ బైట్ ... ఓత్**

**NSD**
**UPSC-CHAIRMAN**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా డాక్టర్ అజయ్ కుమార్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. డాక్టర్ అజయ్ కుమార్ UPSC ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి ఆయన పదవీకాలం ప్రారంభమవుతుంద ని కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ ఒక ఉత్తర్వుల్లో పేర్కొంది. డాక్టర్ అజయ్ కుమార్ 1985 బ్యాచ్ కేరళ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. కాగా, ఆయన గతంలో ఆగస్టు 2019 నుండి అక్టోబర్ 2022 వరకు రక్షణ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.

**NSD**

**PUNJAB - BSF JAWAN- RETURNED**

పంజాబ్ లోని ఫిరోజ్పూర్ వద్ద అనుకోకుండా పాకిస్తాన్ సరిహద్దు దాటి వెళ్లిన సరిహద్దు భద్రతా దళం BSF సైనికుడు పూర్ణం కుమార్ షాను పాకిస్తాన్ సైన్యం ఈరోజు మన దేశానికి తిరిగి అప్పగించింది. ఏప్రిల్ 23వ తేదీన పొరపాటున ఈ బి ఎస్ ఎఫ్ జవాన్ అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్తాన్లో ప్రవేశించడంతో పాకిస్తాన్ రేంజర్స్ దళం అతన్ని నిర్బంధించింది. ఈ ఉదయం పాకిస్తాన్ అతనిని తిరిగి మన దేశానికి అప్పగించినట్లు బిఎస్ఎఫ్ వర్గాలు తెలియజే శాయి. అమృత్సర్లోని అటారి జాయింట్ చెక్పోస్ట్ వద్ద అతనిని అప్పగించినట్లు జలంధర్ ఆకాశవాణి విలేఖరి తెలియ చేస్తున్నారు. ఈ అప్పగింత శాంతియుతంగా నిబంధనల ప్రకారం జరిగిందని అధికారులు తెలియజేశారు . సరిహద్దు కంచ వద్ద పనిచేస్తున్న రైతులకు రక్షణగా ఉన్న బృందంలో BSF జవాను ఒకరిగా ఉండగా, పొరపాటునా వాస్తావాధీన రేఖ దాటి అవతలికి వెళ్లారు.

**NSD**

**MANDAVIYA NSS MEET**

దేశ భద్రత కోసం , పర్యావరణం, సాంస్కృతిక పరిరక్షణ , దేశ సేవకు సంబంధించిన వివిధ అంశాల అనుభవపూర్వకమైన అభ్యాసంలో యువజనులను నిమగ్నం చేయవలసిన

అవసరం ఉందని కేంద్ర యువజన, వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండ వీయ అన్నారు. నిన్న రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ కార్యవర్గ సభ్యుల ఆన్లైన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం భౌగోళికంగా ఎదుర్కొంటున్న సవాళ్ల సందర్భాల్లో సేవ అనే పదాన్ని పునర్ నిర్వచించవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. తాను ఎన్ఎస్ఎస్ వాలంటీర్గా పనిచేసిన రోజులను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరత ఉన్న సందర్భాల్లో యువజనులు , విద్యార్థులు రక్తదానం చేయాలని మై భారత్ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకుని , పౌర రక్షణ యోధులుగా దేశ సేవలో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

## VAISHNAW-SEMICONDUCTOR:

సెమీ కండక్టర్ సృజనాత్మకతకు సంబంధించిన కొత్త అత్యాధునిక డిజైన్ వ్యవస్థలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక పరిజ్ఞాన మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న ప్రారంభించారు. నోయిడాలోనూ, బెంగుళూరులోనూ ఉన్న ఈ వ్యవస్థలను వైష్ణవ్ ప్రారంభిస్తూ మొదటిసారిగా అత్యాధునిక డిజైన్ 3 నానో మీటర్ చిప్ తయారీ వ్యవస్థల ద్వారా భారత్ సెమీ కండక్టర్ సృజనాత్మకతలో భౌగోళికంగా కీలక స్థానం సంపాదించుకుంటోందని అన్నారు.

**BYTE-ASHWINI VAISHNAW**

NSD

**IMD-WEATHER**

ఈరోజు అస్సాం , మేఘాలయ రాష్ట్రాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. రానున్న మూడు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ , త్రిపుర , అస్సాం , మేఘాలయ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. రానున్న మూడు రోజుల్లో మధ్యప్రదేశ్ , విదర్భ , ఛత్తీస్గఢ్ , పశ్చిమ బెంగాల్ , బీహార్ లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం , చెదురు మదురుగా జల్లులతో

పాటు ఈదురు గాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ తెలియజేసింది. తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లో గంగా పరీవాహక ప్రాంతాలు , జార్ఖండ్లో మాత్రం తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుంది.

**NSD**

**KHELO INDIA BIHAR**

బీహార్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ముగింపు దశకు చేరుకుంటోంది. నేడు క్రీడల పదకొండో రోజు , కాగా ఈనెల 4న ప్రారంభమైన ఈ క్రీడోత్సవం రేపు ముగుస్తుంది. 47 స్వర్ణాలు , 39 రజతాలతో సహా 122 పతకాలతో , మహారాష్ట్ర పతకాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. కాగా, రాజస్థాన్ 19 స్వర్ణాలు , తొమ్మిది రజతాలతో సహా 42 పతకాలతో రెండవ స్థానంలో ఉంది. కర్ణాటకను అధిగమించి హర్యానా మూడవ స్థానంలో కొనసాగుతోంది. ఇక కర్ణాటక 4వ స్థానానికి పరిమితమైంది. రెజ్లింగ్, కబడ్డీ, ఫెన్సింగ్ లలో మెరుగైన ప్రదర్శనలతో, హర్యానా 17 స్వర్ణాలు, 13 రజతాలతో సహా 57 పతకాలతో పతకాల జాబితాలో దూసుకుపోయింది. అయితే, అథ్లెటిక్స్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, థాంగ్-టా, రెజ్లింగ్‌తో సహా వివిధ క్రీడలలో ఈరోజు 45 స్వర్ణ పతకాల కోసం క్రీడాకురులు పోటీ పడుచున్నారు . ఫుట్‌బాల్‌లో, బాలుర ఫైనల్ ఈరోజు బెగుసరాయ్‌లో ఒడిశా , జార్ఖండ్ జట్ల మధ్య జరుగుతుంది.

**NSD**

**1000 EARLY TRADE**

రిటైల్ ద్రవ్యోల్బణం ఎన్నో సంవత్సరాల తర్వాత కనిష్ట స్థాయికి చేరుకో వడం, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు ఈరోజు ప్రారంభ వాణిజ్యంలో పుంజుకున్నాయి. ప్రారంభ వాణిజ్యంలో బొంబాయి స్టాట్ ఎక్స్చేంజ్ సూచీ సెన్సెక్స్ 281 పాయింట్లు పెరిగి 81,430కి చేరుకోగా, నిఫ్టీ 97 పాయింట్లు పెరిగి 24,675కి చేరుకుంది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్‌లలో కొనుగోళ్లు కనిపించాయి. ఆసియన్ స్టాక్ మార్కెట్లు మిశ్రమ

జోన్‌లో  లావాదేవీలు సాగిస్తున్నా యి. హాంకాంగ్ ,  షాంఘై,  సియోల్, జకార్తా ఆకుపచ్చ రంగులో ఉండగా, జపాన్, బ్యాంకాక్ ఎరుపు రంగులో ఉన్నాయి.

**NSD**

**SINDOOR-ARMED FORCES**

ఆపరేషన్ సిందూర్ విజయవంత నిర్వహణలో భారత సాయుధ దళాల అత్యున్నత స్థాయి నాయకత్వం నుంచి రక్షణ సిబ్బంది ప్రధానాధికారి ప్రధానాధికారి అనిల్ చౌహాన్, సైనిక ప్రధానాధికారి ఉపేంద్ర ద్వివేది, నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, భారత వైమానిక సిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఏపి సింగ్

**NSD**

Prime Minister Narendra Modi gave a strong message to Islamabad saying that there is no place left in Pakistan where terrorists can breathe in peace. He said, India has the capability to eliminate terrorists in their homes. Mr. Modi said this while interacting with the air warriors and soldiers at Air Force Station Adampur in Punjab.

**[S/B-PM MODI- TERRORIST BREATHE IN PEACE - 28 SECS]**

Hailing the success of Operation Sindoor, the Prime Minister said, India has destroyed nine terrorist camps and eliminated over 100 terrorists in Pakistan.

**[S/B-PM MODI-DESTRUCTION-27 SECS]**

The Prime Minister lauded the courage, valor and professionalism of the armed forces in protecting the nation during Operation Sindoor.

**SB DP-I 14-05-2025**

**CJI GAVAI-OATH**

Justice Bhushan Ramkrishna Gavai today took oath as the 52nd Chief Justice of India. President Droupadi Murmu administered the oath of office to Justice Gavai at a special ceremony at Rashtrapati Bhavan this morning. Justice B R Gavai succeeded Justice Sanjiv Khanna, who demitted office yesterday. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, several Union Ministers, and judges of the Supreme Court attended the ceremony, among others.

**SAKLEN/1022 HRS**

**SB DP-I 14.05.2025**

**UPSC-CHAIRMAN**

President Droupadi Murmu has appointed Dr. Ajay Kumar as the Chairman of the Union Public Service Commission. According to an Order issued by the Department of Personnel and Training, Dr. Kumar's tenure will begin on the day he assumes charge as Chairman of the UPSC. Dr. Kumar is a retired Indian Administrative Service officer from the 1985 batch of the Kerala cadre. He previously served as the Defence Secretary from August 2019 to October 2022.

**SAKLEN/1008 HRS**

**SB DP-I 14.05.2025**

**SINDOOR-ARMED FORCES**

Chief of Defence Staff General Anil Chauhan, along with Army Chief General Upendra Dwivedi, Navy Chief Admiral Dinesh K Tripathi, and Air Force Air Marshal AP Singh shared insights from the highest levels of leadership within the Indian Armed Forces on the successful execution of Operation Sindoor. The discussion highlighted the synergy among the Tri-Services, achieved through well-defined strategic guidance and the effective implementation of modern, multi-domain operations. The operation demonstrated a remarkable level of jointness and integration, which was further explored in deliberations with veterans and strategic think tanks.

**<><><>Bhupendra/1046 HRS**

**SB DP-I 14.05.2025**

**1000 EARLY TRADE**

The domestic benchmark indices rebound in early trade today after retail inflation hit multi-year low and geo-political tensions eased.. Sensex climbed 281 points to 81,430 in early trade while Nifty up 97 points to 24,675. Buying was seen in the midcap and smallcap stocks. The Asian stock markets were trading in a mixed zone. Hong Kong, Shanghai, Seoul and Jakarta were in the green, while Japan and Bangkok were in the red.

**NEELAM/NET/1003 HRS**

**TRIPTI::ANJALI MP-I 14.05.2025**

**MANDAVIYA NSS MEET (Underlined details for website)**

Union Minister of Youth Affairs & Sports Dr. Mansukh Mandaviya has emphasized the importance of engaging the youth in security and various services for the nation, environmental activism, cultural preservation, and experiential learning. He was addressing the online meeting of National Service Scheme (NSS) office bearers of all the states yesterday. Dr. Mandaviya highlighted the need to redefine 'Seva' in the context of current global challenges. He also recalled his experience as a former NSS volunteer.

The State Higher and Technical Education Minister Chandrakant Patil emphasized the blood shortage in an emergency and appealed to college youth and students in the National Service Scheme to register themselves as Civil Defense Warriors on the 'MY Bharat' portal to realize their dream of serving the country by donating blood.

Mr Patil further said that registration can be done on mybharat.gov.in/pages/civil registration. He asked cadets, students and NSS office bearers to mention time span of their life to donate for the nation. He informed that the registration will be done at the district level and the relevant information will also be given to the District Collector's Office. In times of disaster or war, the help of these Civil Defense Warriors will be sought.

**BHAVANA/MUMBAI/MAIL/0736**

**TRIPTI MP-I 14.05.2025**
**SB : JATIN DP-I 14.05.2025**
**PUNJAB - BSF JAWAN- RETURNED**

A Border Security Force (BSF) jawan, Purnam Kumar Shaw, who was detained by Pakistan Rangers on the 23rd of April after he inadvertently crossed the international border in the Ferozepur sector of Punjab, has returned to Pakistan today morning. BSF sources have confirmed the development to Akashvani. He was part of a team protecting farmers working near the border fence when detained. More details are awaited.

**<><><>RAJESH BALI/JALANDHAR /MAIL/1127 HRS**

**TRIPTI::ANJALI MP-I 14.05.2025**
**MORN. VAISHNAW-SEMICONDUCTOR**

Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw inaugurated new state-of-the-art design facilities located in Noida

and Bengaluru. Highlighting the uniqueness of the new facility, Mr. Vaishnaw stated that this is India's first design center to work on cutting-edge 3-nanometer chip design, a milestone that firmly places India in the global league of semiconductor innovation.

Emphasizing the growing momentum in India's semiconductor ecosystem, Mr Vaishnaw announced that the inauguration of the major Semiconductor Design Centre in Uttar Pradesh is a critical step toward developing a pan-India ecosystem that harnesses the rich talent available across the country.

During his interaction with the media, Mr. Vaishnaw asserted that the semiconductor ecosystem in India is progressing well, aligning with Prime Minister Narendra Modi's vision of establishing a comprehensive semiconductor ecosystem in the country. The Minister highlighted that a key feature of this center is its capability to design 3-nanometer chips, among the most advanced in the world, end-to-end within India, marking a first for the nation.

**BYTE-ASHWINI VAISHNAW**

**https://x.com/PTI_News/status/1922263915075153944**

Mr Vaishnaw also announced the launch of a new semiconductor learning kit aimed at enhancing practical hardware skills among engineering students. He also stated that 270+ academic institutions that have already received advanced EDA Electronic, Design, Automation (EDA) software tools under the India Semiconductor Mission will also receive these hands-on hardware kits.

**<><>**

**CB/SAKLEN/ANAND/BHANU/0456**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall conditions at isolated places over Assam and Meghalaya today. The weather agency has predicted heavy rainfall over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Assam and Meghalaya during the next three days. The met department estimated isolated to scattered light to moderate rainfall accompanied with thunderstorm, lightning and gusty winds over Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, West Bengal, Sikkim, and Bihar during the next three days. According to the IMD, East Uttar Pradesh, Gangetic West Bengal and Jharkhand are expected to witness heat wave conditions today.

**SAKLEN/0724**

**SB : JATIN DP-II 14.05.2025**

**DAY KHELO INDIA BIHAR**

The Khelo India Youth Games in Bihar are drawing to a close. Today is the eleventh day of the Games, and the event, which began on the 4th of May, will conclude tomorrow.

Maharashtra started the day by winning one gold and one silver medal this morning. With 122 medals, including 47 gold and 39 silver, Maharashtra is in the top position of the medal tally. Meanwhile, Rajasthan is in second place with 42 medals, comprising 19 gold and nine silver. Haryana remains in third place, having pushed Karnataka to 4th position. With strong performances in wrestling, kabaddi, and fencing, Haryana has surged in medal tally with 57 medals, including 17 gold and 13 silver.

However, 45 gold medals are at stake today across various sports, including athletics, boxing, gymnastics, fencing, Thang-Ta, and wrestling. In football, the boys' final will be played between Odisha and Jharkhand in Begusarai today.

**<><><>DHARMENDRA / PATNA /MAIL/1143 HRS**